ఆక్వా, ఔషధ రంగాలపై నీతి అయోగ్ సమావేశం

విశాలాంధ్ర-విశాఖ: ఆక్వా, ఔషధ, ఉక్కు, పెట్రోకెమికల్ రంగాలపై వీఎంఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం నీతి అయోగ్ సమావేశం జరిగింది. నీతి అయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్రహ్మణ్యం, నీతి ఆయోగ్ సభ్యులు ఎస్. కిషోర్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ పృథ్వీరాజ్, గిరిజన సహకార సంస్థ ఎండి కల్పనా కుమారి, వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, నీతిఆయోగ్ నోడల్ అధికారి కె.ఎస్. విశ్వనాధన్, ఇన్స్టిట్యూట్ ఫర్ సస్టైనబిలిటీ ఎంప్లాయిమెంట్ అండ్ గ్రోత్ తరుపున శిరీష్ శాంకే పాల్గొని స్థానికంగా లభ్యమయ్యే వనరులపై, అభివృద్ధికి అవకాశం ఉన్న వివిధ రంగాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో మార్చి 1నుండి జరగబోవు ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుండి మార్చి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరపు పబ్లిక్ థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను, ముందస్తు ప్రణాళిక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పరీక్ష కేంద్రాల లో లైట్లు, టాలెట్స్, డెస్క్ లు, ఫర్నిచర్ ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు పరీక్షలు వ్రాయుచున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ పనుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికై జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 1న ఒకరోజు జరిగే నైతిక విలువలు పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు 42230 మంది 184 కేంద్రాల్లో హాజరుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం '10-00 గం'ల నుంచి మధ్యాహ్నం 1-00 వరకు జరుగుతుందని, అలాగే ఫిబ్రవరి 3న పర్యావరణ విద్యా పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులు 42230 మంది ఇవే కేంద్రాల్లో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం "10-00 గం"ల నుంచి మధ్యాహ్నం 1-00 వరకు జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఫిబ్రవరి 05 నుండి 20 వరకు 12 కేంద్రాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 3111 మంది హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 20 వరకు జనరల్ ప్రాక్టికల్ కు రెండవ సంవత్సరం విద్యార్థులు మాత్రమే 40,622 మంది 153 కేంద్రాల్లో హాజరవుతున్నట్లు తెలిపారు. జనరల్ మరియు వొకేషనల్ ప్రాక్టికల్స్ రెండు పూటలా ఉదయం 9-00 నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2-00 నుండి సాయంత్రం 5-00 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రానికి హాజరయ్యే విద్యార్థుల పరీక్ష సమయానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ యధావిధిగా జరిగే ప్రక్రియను ఇంటర్ పరీక్షల నిర్వహణ ను ప్రభుత్వ నియమ నిబంధన మేరకు బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్ ఐ ఒ పి.మురళీధర్, డిఐఇఒ, బిరాద, పోలీస్, జీవీఎమ్ సి, వైద్య ఆరోగ్య శాఖ, ఏపి ఎస్ఆర్టీసి, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గీతంలో విద్యార్థులను ఆకట్టుకున్న 'జెమ్-25'

విశాలాంధ్ర-మధురవాడ: వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా, సంస్కృతి నైపుణ్యాలను వెలికి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న గీతం ఎక్సలెన్స్ మీట్-25 (జెమ్) శుక్రవారం అట్టహాసంగా ముగిసింది. స్టాక్ ఎక్స్చేంజ్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథన్ ముఖ్య అతిథిగా పాల్గొని జెమ్25 సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికేట్ లను అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ "భవిష్య యువతను నాయకత్వ లక్షణాలతో బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా వివిధ కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల నిపుణులు హాజరై యువతకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెమ్ కన్వీనర్ డాక్టర్ బి.కృష్ణకుమార్, జెమ్-25 ఛీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.ఎస్.మిత్రా, జెమ్ కో ఆర్డినేటర్ కె.రాధిక హేమాల, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ కె.బుజ్జి నిహార్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

2న ఒడిస్సా వెళ్లున్న సింహాద్రి నాథుడు

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ప్రచార రథం 2 వ తేదీన పట్టువురం వెళ్లనుంది. ఈఓ త్రినాధరావు ఆదేశాల మేరకు ధర్మ ప్రచారం నిమిత్తం పట్టువురంలో 3వ తేదీన సాయంత్రం గం.5 లకు శాంతి కళ్యాణం జరుగుతుంది. 4న పద్మాపురం లో ఉదయం గం 9ల నుండి గం 12 గం ల వరకు నృసింహ హోమం, 5న విష్ణు చక్రపురం ఉదయం, హుండీ ఫర్ గ్రామంలో సాయంత్రం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణం, 6వ తేదీన బికిడి గ్రామంలో ఉదయం 10గం నుండి 1గం వరకు శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి కళ్యాణం జరుగుతుంది. అనంతరం ప్రచార రథం సింహాచలం తిరుగు ప్రయాణం అవుతుందని ఏ ఈ ఓ ఆనంద్ కుమార్ తెలిపారు.

నేడే సామాజిక భద్రత పెన్షన్లు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించరాదు- ఎంపీడీవో జానకి

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం నందు 18 సచివాలయ పరిధిలోని 8632 సామాజిక భద్రత పెన్షన్లకు గాను రూ. 3,66,50,500 నగదు నేడు 01.02.2025 ఉదయం 6.00 గంటలనుండి సచివాలయ సిబ్బందితో శనివారం ఉదయం నుండే పెన్షన్లు పంపిణీ జరుగుతుందని, ఎమ్మెల్సీ ఎలక్షన్ మోడల్ కోడ్ అమలులో ఉన్నందున, కోడ్ ఉల్లంగన జరగకుండా పెన్షన్ పంపిణీ చేయాలని సిబ్బందికి ఆనందపురం మండల ఎంపీడీవో. వి .జానకి ఆదేశాలు జారీ చేశారు.

కుష్టువ్యాధి నివారణోత్సవాలు

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాథం మండలం పొట్నూరు గ్రామంలో కుష్టువ్యాధి నివారణోత్సవాలు గ్రామ పెద్దలు సర్పంచ్, పంచాయితీ, సెక్రెటరీ సహకారంతో బిఐడి టీ-ఆర్ ఉపిహెచ్ ఈ అండ్ టి సంస్థ డీఈవో వి గురునాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి రావడానికి గల కారణాలు నివారణ జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రేవిడి ప్రాథమిక వైద్య కేంద్రం నుండి వైద్య సిబ్బంది స్థానిక ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ వీధులలో అవగాహన కల్పించడం కోసం గ్రామంలో ర్యాలీలు తీశారు. ఈ కుష్టువ్యాధి నివారణోత్సవాలు ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు పలు గ్రామాల్లో నిర్వహిస్తామని గుర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

ఉక్కు కర్మాగారాన్ని ప్యాకేజి కల్పించడంపై హర్షం

విశాలాంధ్ర-ఆనందపురం : విశాఖ ఉక్కు కర్మాగారం పై అనేక్త ప్రవాహాన్ని తొలగించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ప్యాకేజ్ కల్పించడంలో బీజేపి రాష్ట్ర కౌన్సిల్ ఉప్పాడ అప్పారావు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ గతంలో 2000 సంవత్సరంలో నాడు ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ 1.333 కోట్లు ప్యాకేజి ఇచ్చి ఆదుకున్నారు. నేడు భారత ప్రధాని నరేంద్ర మోదీ రూ.11 కోట్లు ప్రత్యేక ఇచ్చి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవడంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమార్, కేంద్ర సహాయక మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ విశాఖ రాకతో విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు ఎన్ డీఏ కూటమికి ప్రత్యేకమైన అభినందించారు. గతంలో ఉన్న ప్రవాహాన్ని తొలగించడానికే ప్రజలు ప్రయోజనం కలిగేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ ఉప్పాడ అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి ఏడుసెలలో బీజెపి టీడీపి జనసేన పార్టీ కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విశాలాంధ్ర ఆనందపురం

బావిలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-ఆనందపురం: మండలంలోని సిర్లపాలెం గ్రామంలో నేలబావిలో పడి మహిళ మృతి చెందింది . వివరాల్లోకి వెళ్తే సిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ సత్యవతి(42) కల్లాల వద్ద నేల బావిలో నీళ్లు తోడుతుండగా కాలుజారి నూతిలో పడి మృతి చెందింది ఈమెకు ముగ్గురు పిల్లలు కుమార్తె జయ బాల కుమారుడు లక్ష్మి నాయుడు(25) బాలమురళి (23)ఉన్నారు .భర్త పైడి సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు

రాజకీయ నాయకులు దొంగలని రుజువైంది

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : తెలుగు ప్రజలారా 'రాజకీయ నాయకులు దొంగలని రుజువయింది' అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ వ్యాఖ్యానించారు. శుక్రవారం కేఏ పాల్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం ఉక్కు గనుల శాఖ మంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్ గురించి మతిలేని మాట్లాడారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు నాలుగు నెలలుగా జీతాలు లేక బాధపడుతుంటే మరో మూడు నెలలు తీవ్రంగా కష్టపడాలనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన మాత్రం రోజువారీ జీతాలు అలవెన్సులు పొందుతున్నారని జీతాలు లేకుండా ఉద్యోగులు ఎలా బ్రతుకుతారు, ఏ విధంగా పనిచేస్తారని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ అమ్మకానికి ప్రభుత్వానికి ఎటువంటి హక్కూ లేదన్నారు. స్టీల్‌ప్లాంట్ ను మాకు విడిచిపెట్టండి, మేము అభివృద్ధి చేసుకుంటామని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ను సెయిల్ లో విలీనం చేయడం లేదని, ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టుకు భయపడుతుంటే. పవన్ కళ్యాణ్ తన అన్నలకు పదవులు ఇప్పించడానికి తాపత్రయపడు తున్నారన్నారు. రాష్ట్ర నాయకులు అందరూ బిజెపికి అమ్ముడుపోయారని, ప్రత్యేక హోదా గురించి మాట్లాడే నాయకుడే కరువయ్యారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నెల రోజుల్లో రూ.30 వేల కోట్లు ఇవ్వాలని, పోలవరం నిర్మాణానికి నిధులు, స్మార్ట్ సిటీల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఇప్పుడేమో ఖజానాలో డబ్బులు లేవని అసెంబ్లీలో చెప్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ పాలనలో అప్పులు చేస్తున్నారని రోజు వైసీపీని, జగన్ ని తిట్టేవారని, ఇప్పుడు లక్ష ఇరవై వేల కోట్లు ఎలా అప్పు చేశారని ధ్వజమెత్తారు. కుంభమేళాలో 300 మంది చనిపోతే ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఈ విషయమై తాను సుప్రీంకోర్టులో పిల్ వేస్తానన్నారు. అలయెల్లో ఎవరికి బీజీపీ దర్శనాలు ఉండకూడదన్నారు. త్వరలో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని, ఎయు, ఓయూ విద్యార్థులు, యువత ముందుకు వచ్చి ప్రజాశాంతి పార్టీలో చేరి ఎన్నికల్లో పోటీచేయాలని పిలుపునిచ్చారు. ..

క్యాన్సర్ విజేతలకై హెచ్‌సిజి పికిల్‌బాల్ టోర్నీ

విశాలాంధ్ర-విశాఖపట్నం: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలోని, హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్, క్యాన్సర్ వ్యాధి విజేతలు, ఛాంపియన్స్, క్లినిషియన్లు సంరక్షకుల కోసం ఉత్తేజకరమైన, సమ్మిళిత పికిల్‌బాల్ టోర్నమెంట్ ని నిర్వహించింది. ఇది వైజాగ్ బీచ్ రోడ్, లాసన్స్ బే కాలనీ, పెద్ద వాల్తేరు లోని ది పిక్లర్స్ హబ్‌లో శుక్రవారం నిర్వహించారు. 'యునైటెడ్ బై యూనిక్' అనే అంతర్జాతీయ నేపథ్యంతో సమలేఖనం చేయబడిన ఈ కార్యక్రమం, క్రీడల ద్వారా ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, క్యాన్సర్ ఛాంపియన్ల వ్యక్తిగత విజయాల బలం, స్థిరత్వం ప్రత్యే కమైన ప్రయాణాలను వేడుక చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని హెచ్‌సిజి క్యాన్సర్ నగరంలోని జాగ్‌లోని హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిత్య కౌరా, హెడ్స్ జి హెడ్ ప్రతీక్ జైన్ చెప్పారు. వైజాగ్‌లోని హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్‌లో ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం వేళ క్యాన్సర్‌తో పోరాడుతూ సంకల్పత లను అధిగమించేందుకు కృషి చేస్తున్న ఛాంపియన్లు ప్రదర్శించిన స్ఫూర్తిదాయకమైన ధైర్యాన్ని ప్రతిబింబించే అవకాశాన్ని కల్పించాం. పికిల్‌బాల్ టోర్న మెంట్ వంటి కార్యక్రమాలు క్యాన్సర్ ఛాంపి యన్‌లలో కమ్యూనిటీ స్ఫూర్తిని ప్రోత్సహించాలని మా అంతిమభావాన్ని వెల్లడి చేస్తాయన్నారు. 20 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం క్యాన్సర్‌కు వ్యతి రేకంగా పోరాటంలో ఐక్యంగా ఉన్న శక్తివంతమైన కమ్యూనిటీని ఒకచోట చేర్చిందన్నారు. పికిల్‌బాల్ టోర్నమెంట్‌లో క్యాన్సర్ ఛాంపియన్‌ల డబుల్స్ మ్యాచ్‌లు జరిగాయనీ, పికిల్‌బాల్, దాని అవకాశాలు బలమైన టీమ్‌వర్క్‌పై దృష్టి పెట్టడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. శారీరక శ్రేయస్సు మరియు భావోద్వేగ స్వస్థత రెండింటినీ ప్రోత్సహించడానికి సరైన కార్యాచరణగా పనిచేస్తుందన్నారు. ఈరోజు మనం ఈ అద్భుతమైన వ్యక్తులను గౌరవించడానికి ఒకే చోట చేరుకున్నాం, వారి కథలు స్థిరత్వంను ప్రతిబింబిస్తాయి. వారి ప్రత్యేకమైన ప్రయాణాలు ఆశ వారు ఎదుర్కొన్న పరీక్షల ద్వారా ప్రకాశవంతంగా ప్రకాశిస్తాయన్నారు.

బడ్జెట్ లో మధ్యతరగతి ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలి

విద్య, వైద్య ఖర్చులను నియంత్రించాలి

పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు

విశాలాంధ్ర-పెందుర్తి: దేశంలో మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్నందున వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ను రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ లో మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే చర్యలను,స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించే కార్యక్రమాలు ప్రతిపాదించాలని,ప్రోత్సాహకాల ద్వారా సూక్ష్మ,మధ్యతరగతి పరిశ్రమలకు ఊతం ఇవ్వాలి. సంపన్న వర్గాలకు మేలు చేసే సంస్కరణలు రెవిన్యూ పెంచే చర్యలను కొనసాగిస్తూనే మధ్యతరగతి,స్థానిక వ్యాపారాలను ఆదుకునే చర్యలు అవసరమే. మధ్యతరగతి పై జీవన వ్యయాల భారం తగ్గించాలి. పన్నుల విధానం ఉదారీనంగా ఉండాలి.విద్యా,వైద్యం వంటి అవసరాల ఖర్చులకోసం అప్పులు చేసి ఆర్థికంగా చితికిపోతున్న మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ లో ఊతం ఇవ్వాలి.స్థానిక వ్యాపారాలు ప్రోత్సహించాలి.తెల్లిగ్గా రుణం దొరికే సరుకు కొనుగోలు ఖర్చులు తగ్గ రాయితీలు ఇతర ప్రోత్సాహకాలు సులువుగా లభించేలా చర్యలు తీసుకోవాలి.సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమలను బలోపేతం చేసేందుకు దేశీ ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాలి.కొత్త ఉద్యోగాలు సృష్టి లక్ష్యంగా బడ్జెట్ ఉండాలి.జాతీయ విద్యా విధానానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.దేశంలోని సకల విద్యా వ్యవస్థలు,శిక్షణా కేంద్రాలపై ఏకీకృత నియంత్రణ ఉండాలి.రాష్ట్రాల పరిధిలో ఉన్నత విద్యాసంస్థలు, గ్రామీణ పాఠశాలలు,నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు,పరిశోధన సంస్థలను ఎక్కువ నిధులు కేటాయించి ఆదుకోవాలి.కేంద్ర ఆర్థిక మంత్రి సగటు మధ్యతరగతి వారిని పూర్తిగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ మూల వెంకటరావు అన్నారు.

న్యాయం గెలుస్తుంది

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు

క్రిస్ గోపాలకృష్ణన్

విశాలాంధ్ర-విశాఖపట్నం: న్యాయం ఎప్పటికీ గెలుస్తుందని కర్ణాటక హైకోర్టు దర్యాప్తు విచారణను ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్, 15 మందిపై బుక్ చేసిన ఎస్సీ/ఎస్టీ కేసులు యధాస్థితి స్థితి గమనించాలని అన్నారు. జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ ఆదేశాలు ఇవ్వారన్నారు. మెమోరాండం ఆఫ్ ఫాక్ట్స్‌తో పాటు దాఖలు చేసిన దరఖాస్తులో పేర్కొన్న కాగ్నిజెన్స్ అంగీకరించడం, ఐపి. నంబర్.1/2025 అనుమతించ బడుతుందన్నారు. దీని ప్రకారం, అనెక్జర్-సిని యొక్క అసలు/ధ్రువీకరించబడిన కాపీ ఉత్పత్తి ప్రస్తుతానికి పంపిణీ చేయబడుతుంది" అని కోర్టు తెలిపింది. క్రిస్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ "నేను ఎప్పుడూ న్యాయాన్ని, న్యాయం, న్యాయం మరియు ప్రతి ఒక్కరినీ వారి నేపథ్యంతో సంబంధం లేకుండా గౌరవించాను. నాపై తప్పుడు ఆరోపణలు చేయడానికి అట్టడుగు వర్గాలను రక్షించడానికి ఉద్దేశించిన చట్టం దుర్వినియోగం చేయబడిందని నేను తీవ్రంగా బాధపడ్డాను. నేను 2022 నుండి కౌన్సిల్ ఛైర్మన్‌గా ఐఐ ఎస్సి తో సంబంధం కలిగి ఉన్నాను, అయితే ఆరోపించిన సంఘటనలు 2014 నాటివి. ఐఐ ఎస్సి సరసమైన మరియు పారదర్శక పరిశీలనల కోసం స్పష్టమైన విధానాలను కలిగి ఉంది, ఇవి ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ పరిధిలో ఉన్నాయి. నిన్న, కర్ణాటక యొక్క హైకోర్టు నాకు మరియు ఇతరులపై ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్ నివారణ) చట్టం ప్రకారం తదుపరి చర్యలు కొనసాగించారన్నారు. ఈ విషయం కోర్టు ముందు ఉన్నందున, తాను న్యాయస్థానాన్ని గౌరవించాను. న్యాయవ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది మరియు న్యాయం ప్రబలంగా ఉంటుందని నమ్మకం.

నేటి నుంచి రెండు రోజులు ప్రభుత్వ

ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు

విశాలాంధ్ర-భీమిలి: భీమునిపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ,ఆదివారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గీతాలాపన, జాతీయ జెండాను, ఉత్సవాలు జెండా ను ఎగురవేయనున్నట్లు తెలిపారు. అనంతరం పైలాన్ ఆవిష్కరణ, ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు, విజేతలకు బహుమతులు ప్రదానం,ఉత్సవ పదవులు అలంకరించిన పూర్వ విద్యార్థులకు,హైస్కూల్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు.సాయంత్రం 4 గంటల నుండి 6.30 వరకు అతిథుల సందేశం ప్రస్తుత విద్యార్థుల తో ఊరేగింపు జరుగుతుందని, తర్వాత బీచ్ వద్ద ఉన్న మన భీమిలిపార్క్ వద్ద పద్మభూషణ్,పద్మవిభూషణ్ రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని, అక్కడ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా హైస్కూల్ వరకు రావడంతో కార్యక్రమంతో మొదటిరోజు కార్యక్రమం ముగుస్తుందని,ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు పూర్వ విద్యార్థుల కు సెయింట్ ఆన్స్ హైస్కూల్ లో ఆటలపోటీలు జరుగుతాయని తర్వాత అల్పాహారం,అనంతరం 10 నుంచి 2 వరకు ప్రార్థనతో ప్రారంభించి వివిధ కార్యక్రమాలు గతంలో హైస్కూల్ లో పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులకు సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు,మధ్యాహ్నం విందు తర్వాత పూర్వ విద్యార్థులతో ముచ్చట్లు,ఫోటోలు, వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు.

ఘనంగా శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి

ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-భీమిలి: భీమిలి పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత నారికేళ ఫలరస అభిషేకములు, హోమం, అమ్మవారికి విశేష పూజ ఆలయ ప్రధానార్చకులు వెలవలపల్లి సత్యసాయి శంకర్ శర్మ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 2500 మందికి నారాయణ సేవ (భోజనాలు) నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు దీపోత్సవ కార్యక్రమం, భీమునిపట్నం శ్రీహరి కుసుమాంబ కోలాటం టీం చే కోలాటం నిర్వహిస్తారని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పూసర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బొండా బాలాజీ, కోశాధికారి మాదా వెంకట జగన్నాథ్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు, న్యాయవాది , ముమ్మిడిశెట్టి సునీల్, కార్యదర్శి ఉసిరి కిల విశ్వేశ్వరరావు కోశాధికారి వెంకటేష్, వాసవి ప్రార్ధన మందిర సంఘ అధ్యక్షులు కట్టమూరి రమణారావు, కార్యదర్శి కంచర్ల కామేష్, కోశాధికారి బొండా కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు పోలిశెట్టి వెంకట ప్రసాద్, న్యాయవాది పోలిశెట్టి వెంకటేష్, భీమునిపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదా వెంకట పార్ధశీలం, మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు, కొత్త రామకృష్ణ,గుగ్గిళ్ళ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి పదవీ విరమణ

విశాలాంధ్ర-గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయ ఉద్యోగి శుక్రవారం ముగ్గు వరహాలరావు అనే ఉద్యోగి పదవీ విరమణ పొందారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం వేద, నాదాల నడుమ కప్ప స్తంభం ఆలింగనం, బేడా మండపం ప్రదక్షిణ, వారి గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చెప్పించారు. వేదవ ఆశీర్వచనం చేయించి ఈఓ. వి త్రినాధరావు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ మండపంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. రిటైర్ అయిన ఉద్యోగికి విజయనగరం డిఆర్ఓ. శ్రీనివాసమూర్తి, అధికారులు, సిబ్బంది స్నేహితులు, బంధువులు

చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి

ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి మాఘ మాసం శుక్ల పక్షం విదియ శుక్రవారం సందర్భంగా నిత్య అర్చనలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించి ప్రత్యేక కుంకుమార్చనలు, పుష్పార్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహించి సిరిసాంబ మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, శుక్రవారం అమ్మవారి రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు జరిపి అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, రమణ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా హేమలత దంపతులను ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదం చేసి దుశ్శాలువతో సత్కరించి ప్రసాదం అందజేశారు. మిథిలాపురి ఉడా కాలనీ వాస్తవ్యులు శ్రీనివాస్, శ్రీప్రమణి కాలనీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన పులిహోర, కృష్ణ నిధి, భారతి దేవి సహకారంతో ఏర్పాటు చేసిన టీవీ బాండీ ప్రసాదం అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేకంగా అలకరణ చేసి కుంకుమార్చనలు పుష్పార్చనలు చేసి నీరాజన మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లా మోహన్ శివకృష్ణ, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా రమణ, పిల్లా రాజు, కేసనకుర్తి అప్పారావు, పిల్లా ముఖ్య సభ్యులు పిల్లా పోతురాజు, పిల్లా అప్పన్న, ఎస్. శ్రీను, డి.అప్పారావు, పి.రాంబాబు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

PASSPORT MISSING

I KAKANI CHARVAK (aadhaar no.560939696550) S/o KAKANI SAMBASIVARAO, door no. 39-8-38/2, srichakra nilayam, near balabhanu vidyanilayam, madhavadara, visakhapatam, AP, INDIA. I have lost my original passport No. U6950739. While travelling from my home to Railway station(Vsp) by auto on 24-01-2024. If Any one finds please inform me.
Ph: 9573481789